క్లుప్తంగా

పక్షవాత రోగికి నిత్యావసర వస్తువుల పంపిణీ



తెనాలిఅర్బన్: పక్షవాతంతో బాధపడుతున్న 7వ వార్డు వాసి వి.గిరిబాబుకు ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు మంగళవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పాశం వెంకటేష్, ఏఐవైఎఫ్ తెనాలి నియోజకవర్గ కార్యదర్శి పల్నాటి నాగరాజులు మాట్లాడుతూ పక్షవాతంతో బాధపడుతున్న గిరిబాబుకు ప్రభుత్వం ఇంతవరకు పింఛన్ మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పింఛన్ ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అశోక్, రవితేజ, రాజేష్, ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాల నిరోధానికి ప్రతిజ్ఞ



తెనాలి: బాల్యవివాహాలను నిరోధించడంలో ప్రతిఒక్కరం బాధ్యతను తీసుకుంటామని మంగళవారం ఇక్కడి పినపాడులో జరిగిన జగనన్న సురక్ష సభలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సభకు హాజరైన ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలను అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సభాముఖంగా తెలియజేశారు. బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండేవరకు వారికి వివాహాలు తలపెట్టమని, తమ పరిసరాల్లో ఎవరైనా ఇందుకు పూనుకుంటే చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇస్తామని ప్రతిజ్ఞ సారాంశం. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య ప్రతిజ్ఞ చే యించారు.

కెప్టెన్ విజయప్రసాద్‌కు శ్రద్ధాంజలి



తెనాలి: ×ఆపరేషన్ విజయ్×లో భాగంగా శ్రీలంకకు వెళ్లి, అక్కడ ఎల్‌టీటీఈతో జరిగిన పోరులో అమరుడైన కెప్టెన్ యర్రంనేని విజయప్రసాద్ 35వ వర్ధంతిని మంగళవారం ఇక్కడ నిరాడంబరంగా జరుపుకున్నారు. చెంచుపేటలోని శ్రీశ్రద్ధానంద వృద్ధాశ్రమంలో కెప్టెన్ విజయప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భారత శాంతి దళం తరఫున శ్రీలంకలో విధులు నిర్వహిస్తూ ఎల్‌టీటీఈ అధినేత ప్రభాకరన్‌ను పట్టుకునే క్రమంలో జరిగిన బాంబుదాడిలో విజయప్రసాద్ మృతిచెందినట్టు గుర్తుచేసుకున్నారు. అతి చిన్నవయసులోనే సైన్యంలో చేరి కెప్టెన్ స్థాయికి ఎదిగిన తెనాలివాసి విజయప్రసాద్‌ను స్మరించుకోవటం తెనాలివాసుల బాధ్యతగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ వేజళ్ల ఉమామహేశ్వర్ అన్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. విజయప్రసాద్ తండ్రి వై.ఎల్.నారాయణ, విశ్రాంత తహసీల్దార్ మురహరిరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



తెనాలిఅర్బన్: ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఎంప్లాయీస్ యూనియన్ 72వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆర్టీసీ డిపో ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు బి.సాంబశివరావు జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డిపో అధ్యక్ష కార్యదర్శులు ఎం.మనోజ్‌కుమార్, కె.బాబు, జోనల్ నాయకులు పి.యలమంద, రీజనల్ నాయకులు ఐ.రాజేష్‌ఖన్నా, నాయకులు డిడిఎస్.రావు, వి.జోషిబాబు, పోలేరమ్మ, డి.లక్ష్మీ పార్వతీ, జి.భూలక్ష్మి, జె.పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు

- వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం
- పలువురు లబ్ధిదారులు పవన్ వ్యాఖ్యలపై విమర్శ

తెనాలిఅర్బన్: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధుల్లా వలంటీర్లు పనిచేస్తున్నారని పలువురు లబ్ధిదారులు వ్యాఖ్యానించారు. గతంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేందని నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అలాంటి పరిస్థితి పూర్తిగా తొలిగిపోయిందని వారు చెప్పారు. వారధుల పనిచేసే వలంటీర్లపై వివిధ రాజకీయ పార్టీల నాయకులు అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు.

సంక్షేమాన్ని చేరువచేసిన వలంటీర్లు



ప్రభుత్వం అందించే సంక్షేమాన్ని మాకు తెలియజేయడంతో పాటు వాటిని మాకు వలంటీర్లు చేరువ చేశారు. వారే మా ఇంటికి వచ్చి వివరాలు అన్ని నమోదు చేసుకోవడంతో పాటు పథకాలు పొందేందుకు అవసరమైన సర్టిఫికెట్లను తీసుకువెళ్లి దరఖాస్తు చేశారు. తద్వారా నాకు కాపు నేస్తం నగదు జమ అయ్యాయి.

– చిక్కా దుర్గాదేవి, కాపునేస్తం లబ్ధిదారులు

నెల మొదటి రోజే పింఛన్ అందిస్తున్నారు



వలంటీర్లు అర్హులైన వారికి నెల మొదటిరోజునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య, వింతతు, వికలాంగ పింఛన్లను అందిస్తున్నారు. అంతేకాకుండా వివిధ పథకాల కోసం అవసరమైన ఇన్‌కాం, క్యాస్ట్ సర్టిఫికెట్లకు వారే దరఖాస్తు చేసి వాటిని సకాలంలో మాకు అందిస్తున్నారు. వలంటీర్ల వాల్లే ఈబీసీ నేస్తంకు సకాలంలో అర్హత సాధించగలిగాను.

– కొమ్మూరు వెంకట నాగలక్ష్మి, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు

ప్రభుత్వానికి ప్రజలకు వారధులు వలంటీర్లు



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధుల వలంటీర్లు పనిచేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ సంక్షేమ పథకాలను మాకు సకాలంలో తెలియజేస్తున్నారు. అలాగే అర్హులైన వారికి వాటిని అందేలా చూస్తున్నారు. వారిసేవలు మరువరానివి.

– మొక్కపాటి సత్యవతి, ఈబీసీ నేస్తం లబ్ధిదారులు

వలంటీర్లపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



వలంటీర్లపై వివిధ రాజకీయ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యాలు చేయడం బాధకరం. వారు కరోనా సమయంలో మాకు ఎంతో అండగా ఉన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అందించే ఇళ్ల స్థలాలకు వారే దరఖాస్తు చేసి వాటిని మాకు ఇప్పించారు. ఇంతటి సేవ చేస్తున్న వారిపై రాజకీయ నాయకులు విమర్శలు చేయడం మానుకోవాలి.

–అగర్వాల్ దుర్గాభవానీ, ఇంటి స్థలం లబ్ధిదారురాలు

సంక్షేమం అందించడమే వలంటీర్ల అజెండా



తమ వార్డులో పనిచేసే వలంటీర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడమే ప్రధాన అజెండా చేసుకుని పనిచేస్తున్నారు. వారి వేతనం తక్కువ అయిన ఎంతో బాధ్యతతో అందరికి అందుబాటులో ఉంటూ ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. సేవాదృక్పథంతో పనిచేస్తున్న వలంటీర్లను అందరూ అభినందించాలి.

– పరాకుశం వెంకటరమణ, ఇంటి స్థలం లబ్ధిదారులు

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



చివలూరు గ్రామంలో ఎస్సీ కాలనీలల్లో ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శివకుమార్

చివలూరు(కొల్లిపర): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చివలూరు గ్రామంలో ఎస్సీ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం అధికారులు, గ్రామ పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన వారు ఇంకా ఎవరైనా ఉంటే గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది గుర్తించి అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడంమే కాకుండా పార్టీలు, కులమతాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందజేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాత్రమే అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి గ్రామంలో 668 గృహాలు ఉండగా 1722 జనాభా కు జగనన్న అమ్మ ఒడి, జగనన్న విద్య దీవెన, వైఎస్సార్ చేయూత, జగన్న చేదోడు, సున్నావడ్డీ, ఇళ్ల పట్టాలు వంటి వివిధ సంక్షేమ పథకాలు ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాలో రూ.9,92,39,400 జమ చేసినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు ద్వారా తమ కుటుంబం ఆర్థికంగా ఎంతగానో ఎదగటానికి ఉపయోగపడుతున్నాయి అని ఎస్సీ కాలనీ వాసులు చెప్పటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో ఎస్సీ కాలనీ వాసులు మాట్లాడుతూ శ్మశాన వాటిక వద్ద రోడ్డు , అదేవిదంగా కలనీల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు.స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గడప గడపకూ కార్యక్రమం పూర్తి అయిన వెంటనే 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా వారంలో ఎక్కడ ఎక్కడ ఏమి అవసరం అంశాలను పరిశీలించి వెంటనే పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.తొలుత ఎమ్మెల్యే , ఎంపీపీతో, స్థానిక నాయకులతో కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి, సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి, ఎంపీటీసీ కారుమంచి పృధ్వీకుమార్, మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు ఆరిగ చంద్రారెడ్డి, మాజీ మండల ఉపాధ్యక్షులు కళ్ళం వెంకటప్పారెడ్డి, మండల మహిళాఅధ్యక్షురాలు సుజాత,వివిధ గ్రామాల ఎంపీటీసీలు కె.శ్రీలత, మర్రెడ్డి మాధవి, వివిధ గ్రామాల పార్టీ ప్రధాన నాయకులు అవుతు నగేష్‌రెడ్డి, అవుతు శేఖర్‌రెడ్డి, పచ్చవ రమేష్, పిల్లి గంగాధర్, మండ్రు రాజు, బొమ్ము నాగిరెడ్డి, వివిధ గ్రామల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

'గడప గడపకు' విజ్ఞప్తులతో అభివృద్ధి పనులు



జగ్గడిగుంటపాలెంలో ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే శివకుమార్

జగ్గడిగుంటపాలెం(తెనాలి): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతోందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం సచివాలయం పరిధిలో రూ.20 లక్షలను కేటాయించినట్టు గుర్తుచేశారు. తెనాలి మండలం జగ్గడిగుంటపాలెంలోని వైఎస్సార్ కాలనీలో రోడ్డు నిర్మాణం ఆవశ్యకతను, విద్యుత్ లోవోల్టేజితో పడుతున్న అవస్థలను ఇటీవల గ్రామస్తులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పరిగణనలోకి తీసుకున్న ఎమ్మెల్యే శివకుమార్ రూ.8.5 లక్షలతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం సాయంత్రం శంకుస్థాపన చేశారు. విద్యుత్ లోవోల్టేజి నివారణకు రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో తెనాలి ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపీటీసీ కాజ భద్రావతి, పసుపులేటి వెంకయ్య, కాజ బాలాజీ, మోహన్‌రెడ్డి, బాజీ, నజీర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో రౌడీషీటర్ అరెస్ట్

తెనాలిరూరల్: హత్యాయత్నం కేసులో రౌడీషీటర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల కథనం మేరకు పట్టణ సుల్తానాబాద్ సుందరయ్యనగర్‌కు చెందిన వరికుంట్ల ఏసుబాబు సోమవారం సాయంత్రం చెంచుపటేలోని ఓ బార్ వద్ద నిలబడి ఉండగా అతని పాత మిత్రుడు, రౌడీషీటర్ తలవరస వియబాబు అలియాస్ అప్పు అక్కడికి వచ్చిడు. ఏసుబాబు తనను దూరం పెట్టాడన్న కోపంతో పగిలిన బీరు సీసాతో దాడి చేసి తీవ్రంగా గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడిని మంగళవారం పట్టణ శివారు జేఎంజే కళాశాల సమీపంలో నిందితుడు అప్పును అరెస్ట్ చేసినట్టు ఎస్ఐ ఎం. విజయ్‌కుమార్ తెలిపారు.

కట్నం వేధింపులపై కేసు

తెనాలిరూరల్: కట్నం వేధింపులపై కేసు నమోదైంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణ చినరావూరుకు చెందిన గృహలక్ష్మి తనను భర్త నాగేంద్ర వరప్రసాద్ అదనపు కట్నం కోసం మానసిక శారీరక వేధింపులకు గురి చేస్తున్నాడని పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వన్ టౌన్ పోలీసులు మంగళవారం రాత్రి తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

తెనాలిఅర్బన్: ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. హెల్త్ హాస్పటల్ సౌజన్యంతో మంగళవారం ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో వీలినం చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులగా మార్చిందని గుర్తు చేశారు. డిపోలో చేసే ఉద్యోగులందరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం హెల్త్ హస్పటల్ వైద్యులు ఉద్యోగులకు వివిద రకాల పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజశేఖర్, సీఐ ప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

నేతాజీ నగర్‌లో కార్డన్ సెర్చ్



ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్న డీఎస్పీ మురళీకృష్ణ, సీఐలు

రేపల్లె: చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయటానికి కార్డన్ అండ్ సెర్చ్ చేపడుతున్నట్లు రేపల్లె డీఎస్పీ తక్కెళ్లపాటి మురళీకృష్ణ చెప్పారు. పట్టణంలోని 24వ వార్డు నేతాజీనగర్‌లో మంగళవారం తెల్లవారుజామున 75 మంది పోలీసు సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గంజాయి, నాటుసారా వంటి నిషేధిత మాదక ద్రవ్యాల క్రయ, విక్రయాలను నివారించటమే ధ్యేయంగా నిఘాను పటిష్ట పరిచామని డీఎస్పీ తెలిపారు. నేతాజీనగర్‌లో విస్తృత తనిఖీలు నిర్వహించగా ఎటువంటి మాదక ద్రవ్యాలు లభించలేదని తెలిపారు. సరైన పత్రాలు లేని 38 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. యజమానులు వాహనాలకు సబంధించిన పత్రాలను చూపించని పక్షంలో సీజ్ చేసి, కోర్టుకు హాజరు పరుచుతామని చెప్పారు. గంజాయి, నాటు సారా విక్రయాలపై పోలీసు శాఖకు సమాచారం అందించాలని కోరారు. వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్డర్ సెర్చ్‌లో పట్టణ, రూరల్ సీఐలు నజీర్‌బేగ్, శివశంకరరావు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష'తో ప్రజలకు ఎంతో ప్రయోజనం

ఎమ్మెల్యే శివకుమార్

తెనాలి: జగనన్న సురక్ష కార్యక్రమంలో 11 రకాల సర్టిఫికెట్లను నేరుగా ప్రజల వద్దకే వచ్చి అందజేసే గొప్ప కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ చెప్పారు. స్థానిక ఐలమ్మ రజక చెరువు పార్కులో మంగళవారం జగనన్న సురక్ష ప్రత్యేక సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ సర్టిఫికెట్ల కోసం 248 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 181 మందికి పంపిణీ చేశారు. మిగిలిన వాటిలో అర్హత కలిగిన సర్టిఫికెట్లను డిజిటల్ సిగ్నేచర్ పూర్తిచేసి వలంటీర్లు ఇంటివద్దనే అందజేస్తారని తెలిపారు. పైసా ఖర్చు లేకుండా సర్టిఫికెట్లను అందించే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సయ్యద్ ఖలేదా నసీమ్, కమిషనర్ ఎం.జస్వంతరావు, కౌన్సిలర్లు వీర్లపాటి విజయలక్ష్మి, దేసు శ్రీనివాసరావు, బూరెల దుర్గాప్రసాద్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, షేక్ మీరావలి, అక్కిదాసు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో లబ్ధిదారుల్లో సంతోషం

ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



జగనన్న సురక్ష క్యాంప్‌లో సర్టిఫికెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే శివకుమార్

తూములూరు(కొల్లిపర): జగనన్న సురక్ష కార్యక్రమంతో లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని తూములూరు, దావులూరు గ్రామాల్లో మంగళవారం అధికారులు జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే క్యాంప్‌లో పాల్గొన్ని కుల, ఆదాయం , వన్‌బీ , ఫ్యామిలీ మెంబర్ , ఆధార్‌మొబైల్ లింక్, సీసీ కార్డులు వంటి 11 సేవలు ఉపయోగించుకొన్న తూములూరు గ్రామ సచివాలయంలో 450 మందికి , దావులూరు గ్రామ సచివాలయంలో 649 మంది సంబంధిత ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీల మేరకు పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తూ ఆర్థికంగా ఆదుకుటుంన్నారని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అవసరమైన ధ్రువపత్రాలను అధికారులు, వలంటీర్లు ఇంటి వద్దకే అందిస్తున్నట్లు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలన్నీ వేగవంతంగా పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దావులూరు గ్రామంలో అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో సంక్షేమం ద్వారా 11.36కోట్లు, తూములూరు గ్రామంలో సంక్షేమం ద్వారా రూ.22కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు హయాంలో జన్మభూమి కమిటీలు సూచించిన వారికి మాత్రమే పథకాలు అందేవని, నేడు అర్హత ప్రామాణికంగా పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందుతున్నాయని స్పష్టం చేశారు. గతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలోను ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు 99 శాతం మందికి లబ్ధిచేకూరిందన్నారు. మిగిలిన ఒక్క శాతం లబ్ధిదారులకు పథకాలు వర్తింపజేసేందుకు సీఎం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం తూములూరు గ్రామంలో రైతులు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ సుమారు 2.5 కిలోమీటర్లులల్లో ఉన్న నల్లగుంట డొంక రోడ్డు వర్షం కారణంగా మోకాలు లోతున బురద ఉండడంతో రైతులు పొలంలోకి ఎరువులు తీసుకువెళ్ళడం, పంటలు బయట తీసుకుపోడం చాలా ఇబ్బందిగా ఉందని వాపోయారు. గతంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కూడా తమ దృష్టి కి తీసుకువచ్చామని గుర్తు చేశారు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 రోజుల్లో డొంక రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్‌లు అంబటి సంధ్యాదేవి, బాణవత్‌అరుణాబాయ్, ఉపసర్పంచులు గాజుల రమేష్, మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఎంపీటీసీలు అద్దంకి బోసుబాబు, అవుతు బసవపున్నారెడ్డి, మర్రెడ్డి మాధవి, సొసైటీ అధ్యక్షులు ఈమని హరికోటిరెడ్డి, పాలకేంద్రం అధ్యక్షులు ఉయ్యూరు ఉమమహేశ్వరరెడ్డి, కొల్లి రాఘవరెడ్డి, ఈద హర్షవర్ధన్‌రెడ్డి, అద్దంకి వేణుగోపాల్‌గౌడ్, మోర్ల శ్రీను,పల్లె మధుసుధన, మర్రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, నాదేండ్ల శ్రీను, తహసీల్దారు జి.నాంచారయ్య, ఇన్‌చార్జి ఎంపీడీఓ వి.చంద్రమోహన్, పంచాయతీ కార్యదర్శి ఎం.రవిశంకర్ పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి



జనాభా దినోత్సవం పురస్కరించుకుని ర్యాలీ నిర్వహిస్తున్న డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది

మున్నంగి(కొల్లిపర): యువత, నూతన దంపతులు కుటుంబ నియంత్రణ పద్ధతులు తెలుసుకుని వాటిని పాటించి వారి జీవితాన్ని ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని డాక్టర్ వేముల ప్రియాంక అన్నారు. మంగళవారం స్వాతంత్ర్యఅమృత మహోత్సవంలో భాగంగా ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని మున్నంగి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి, గ్రామస్తులకు కుటుంబనియంత్రణ పద్ధతులు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఉచిత ఆరోగ్య సేవలు చేయటమే కాకుండా ప్రజా అభ్యున్నతికి కృషి చేయాలన్నారు, అనంతరం కుటుంబ నియంత్రణ పై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సమాజ ఆరోగ్యాధికారిణి దాసర స్వరూపరాణి, ఆరోగ్య విస్తరణాధికారి వంగర బుజ్జిబాబు, హెల్త్ విజిటర్ బెజ్జం దవనం, సూపర్‌వైజర్ కొడాలి ప్రసాద్, స్టాఫ్ నర్స్ వెన్నం ప్రశాంతి, గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల వ్యాఖ్యలు అర్థరహితం

- ఆరోపణలు నిరూపించకపోతే క్షమాపణ చెప్పాలి
- 15వ వార్డు వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ కోటేశ్వరరావు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ కోటేశ్వరరావు

తెనాలిఅర్బన్: తనపై 15వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి చేసిన వ్యాఖ్యాలు అర్థరహితమని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు పేర్కొన్నారు. 15వ వార్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15వ వార్డులో తమ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు రూ.47 కోట్లతో సంక్షేమాన్ని వార్డు ప్రజలకు అందించినట్లు తెలిపారు. అలాగే రూ.60 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఎటువంటి అవినీతికి తావులేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని, తనపై టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు రుజువు అయితే తన పదవికి రాజీనామా చేస్తామని సవాల్ విసిరారు. లేని పక్షంలో అతను టీడీపికి రాజీనామా చేసి నాకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో 15వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు చెన్ను శ్రీనివాసరావు, సుంకర కొండలరావు, మేడేపల్లి ప్రభాకర్, మామిడాల సుమన్, గరి వెంకటేశ్వర్లు, కాటం సరోజ, అలదాసు రాధ, తదితరులు పాల్గొన్నారు.

అధిక జనాభా సమస్యలు తెలుసుకోవాలి



ధూళిపూడి ర్యాలీలో పాల్గొన్న డాక్టర్ భవానీశ్రీ

నగరం: అధిక జనాభా వల్ల కలిగే సమస్యలను ప్రజలకు తెలిపాలని డాక్టర్ భవానీశ్రీ చెప్పారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ధూళిపూడి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భవానీశ్రీ మాట్లాడుతూ ఒకరు లేదా ఇద్దరు పిల్లలతో కుటుంబ నియంత్రణ పాటించడం వల్ల జనాభాను తగ్గించవచ్చన్నారు. పీహెచ్‌సీ నుంచి ర్యాలీ ప్రారంభించి ధూళిపూడి వీధుల్లో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నజిల్లా పర్వీన్, సీహెచ్‌వో బాబురావు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ పాటించాలి

కొల్లూరు: పెరుగుతున్న జనాభాను నియంత్రించాలంటే.. కుటుంబ నియంత్రణ పాటించడం ముఖ్యమని కొల్లూరు పీహెచ్‌సీ వైద్యురాలు సుష్మసుశాన్ అన్నారు. మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ప్రదర్శన నిర్వహించారు. పీహెచ్‌సీ నుంచి ప్రదర్శన ఆమె ప్రారంభించారు. సీహెచ్‌ఓలు సుబ్బారెడ్డి, పి. శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.